కలెక్టరేట్ ఎదుట నిరసనలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

బంద్ విజయవంతం...

- స్వచ్ఛందంగా మూసివేసిన ప్రయివేట్ విద్యాసంస్థలు
- విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణే ధ్యేయం
- వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల నాయకులు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ, కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరుతూ వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు బుధవారం చేపట్టిన రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రయివేటు యాజమాన్యాలకు చెందిన విద్యాసంస్థలను మూసివేసి బంద్‌కు సహకరించారు. ఈ బంద్‌కు మద్దతుగా సిపిఎం, సిపిఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి పాల్గొని మద్దతు తెలిపారు. కర్నూలు నగరంలో విద్యాసంస్థల బంద్ నేపథ్యంలో వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించి, అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, డివైఎఫ్ఐ, ఎఐవైఎఫ్, పివైఎంఎల్ సంఘాల ఆధ్వర్యంలో బంద్ విజయవంతమైంది. కర్నూలు నగరంలోని ప్రయివేట్ విద్యాసంస్థలు ముందుగానే బంద్ డిక్లేర్ చేశాయి. ప్రభుత్వ విద్యా సంస్థలను ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ తదితర విద్యార్థి, యువజన సంఘాల నాయకులు వెళ్లి బంద్‌కు మద్దతి ఇవ్వాలని కోరగానే అన్ని సంస్థలూ స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్, పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షబీర్ మాట్లాడారు. 32 మంది విద్యార్థులు, యువకుల బలిదానాలతో, వామపక్షాల ఎంపీల రాజీనామాలతో ఏర్పడిన విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆలోచనను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 25 మంది ఎంపీలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచుతానన్న జగన్మోహన్ రెడ్డి నేడు ఢిల్లీ కేంద్రం ముందు మోకరిల్లుతున్నారని, ఉక్కు పరిశ్రమ రక్షణ కోసం పని చేయడం లేదని విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షమైన టిడిపి, జనసేన పార్టీలు సైతం విశాఖ ఉక్కు పరిశ్రబ రక్షణకు, అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో ఉక్కు నిర్మాణం కోసం ఏ మాత్రం కృషి చేయడం లేదన్నారు. అతిపెద్ద పారిశ్రామిక నగరంగా ఎదగడానికి విశాఖ ఉక్కు గాజువాకకు తోడ్పడిందని తెలిపారు. వేలాది మందికి ఉపాధి కల్పిస్తోందని చెప్పారు. అలాంటి ఉక్కు పరిశ్రమనే ప్రయివేటీకరించాలని చూడడం దారుణమని, కడపలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉక్కు రక్షణ కోసం, ఉక్కు సాధన కోసం విద్యార్థి, యువజన సంఘాల పోరాటం ఇది ఆరంభం మాత్రమేనని, మున్ముందు మరిన్ని ఉద్యమాలను చేపడతామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, రాఘవేంద్ర, నగర అధ్యక్ష, కార్యదర్శులు అమర్, సాయి, ఉదయ్, ప్రకాష్, నాయకులు అబు బాకర్, భాస్కర్, అమీర్, యోగి, ఆర్యన్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, నాయకులు శ్రీరాములు, శరత్, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, కారుమంచి, నాయకులు భీసన్న, ఎఐఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి నాగరాజ్, పిడిఎస్‌యు నాయకులు రమణ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన చేపడుతున్న నాయకులు

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

విశాఖ ఉక్కు ఉద్యమం చారిత్రాత్మకం

- విభజన హామీల అమలులో కేంద్రం విఫలం - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ
- కలెక్టరేట్ ఎదుట సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణను అడ్డుకుంటూ అక్కడ కార్మికులు చేపడుతున్న ఉద్యమం చారిత్రాత్మకమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. దాదాపు వెయ్యి రోజులుగా ఈ ఉద్యమాన్ని కొనసాగించడం నేటి రోజుల్లో చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటీకరించాలని చూడడం దుర్మార్గమని విమర్శించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ సాగుతున్న పోరాటంలో భాగంగా వామపక్ష విద్యార్థి, సంఘాలు చేపట్టిన బంద్‌కు బుధవారం కలెక్టరేట్ ఎదుట సిపిఎం, సిపిఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మద్దతుగా నిరసన చేపట్టారు. సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణా రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలను అమలు చేయడంలో విఫలమయిందని విమర్శించారు. ఇప్పుడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరి రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందంటే అది బిజెపి ద్వారానే జరిగిందని ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడంలో కేంద్రం విఫలమైందని తెలిపారు. రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి కూడా నాలుగున్నర సంవత్సరాల్లో ఒక్క ఇటుక కూడా వేసింది లేదన్నారు. బిజెపికి మరోసారి అధికారం కట్టబెట్టాలని జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ మద్దతు పలకడం విడ్డూరమన్నారు. గతంలో బిజెపిపై విమర్శలు చేసిన పవన్ నేడు మరోసారి ప్రధాని మోడీని చేయాలని ప్రకటనలు గుప్పించడం సిగ్గుచేటన్నారు. మోడీకి మద్దతు పలుకుతున్న పార్టీలకు గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయి మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమను అదానికి కట్టబెడుతుంటే జగన్మోహన్ రెడ్డి మాట్లాడక పోవడం దుర్మార్గమన్నారు. బిజెపికి మద్దతు ఇస్తున్న టిడిపి, జనసేన, వైసిపిలు వెంటనే తెగదింపులు చేసుకొని రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని హితవు పలికారు. కడపలో వెంటనే ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి లలిత, జిల్లా కార్యదర్శి మునెప్ప, నగర కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బిసి డిక్లరేషన్ అమలుకు కృషి చేద్దాం

బిసి రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న బిటి.నాయుడు

అఖిల పక్ష పార్టీకు, కుల సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా బిసి రౌండ్ టేబుల సమావేశం బుధవారం కర్నూలు నగరంలోని మౌర్య ఇన్ హోటల్ పరిణయ సమావేశ హాలులలో టిడిపి బిసి సెల్ నాయకులు పిజి.నరసింహులు యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. కర్నూలు మౌర్యాయిన్ హోటల్‌లో కర్నూలు జిల్లాలోని అఖిల పక్షపార్టీలు టిడిపి ఆయా పార్టీలు, వివిధ కుల సంఘాల, ప్రజాసంఘాల నాయకులు బిసి రౌండ్ టేబుల సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో కొన్ని అంశాలను సుదీర్ఘంగా చర్చించి వాటిని ఆమోదించి, కర్నూలు బిసి. డిక్లరేషన్‌గా ప్రకటించారు. టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ బిటి.నాయుడు మాజీ ఎమ్మెల్సీ కెఇ.ప్రభాకర్ తదితరులు మాట్లాడారు. సబ్ ప్లాన్ నిధులు రూ.75 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం దారిమళ్లించిదని తెలిపారు. టిడిపి ఆధికారంలోకి వస్తే సబ్‌ప్లాన్‌ను అమలు చేస్తామన్నారు. నిధుల పెంపునకు కృషిచేయాలని, స్వయం ఉపాధి రుణాలు, 30కి పైగా సంక్షేమ పథకాలను పునరుద్దరించాలన్నారు. వైసిపి ప్రభుత్వం 10 శాతం తగ్గించి, 15,800 పదవులను బి సి లకు దూరం చేసిందన్నారు. తిరిగి 34 శాతం పదవులు స్థానిక సంస్థల్లో అమలు చేయాలన్నారు. విదేశీ విద్య, స్కిల్ డెవలప్‌మెంట్, స్టడీ సర్కిల్స్ వంటి విద్యా పథకాలను పునరుద్దరించాలన్నారు. బిసిలకు కేంద్రం నుండి సబ్సీడీ కింద రావల్సిన నిధులను రాబట్టాలన్నారు. నామినేటెడ్ పదవులలో బిసి వర్గాలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. బిసిలపై దాడులు తప్పుడు కేసులు, హత్యలు వంటి వాటిని నివారించేందుకు బిసిచట్టం తీసుకురావాలన్నారు. బిసి ల సమస్యలపై బిసి కుల సంఘాలు, ప్రజా సంఘాలు, అఖిల పక్షాలతో కలిసి ఐక్య కార్యాచరణతో ముందుకు వెళ్లాలన్నారు. టిడిపి బిసి సెల్ రాష్ట్ర నాయకులు పరిశీలకులు రాష్ట్ర బి సి సెల్ ప్రధాన కార్యదర్శులు వీరంకి వెంకట గురుమూర్తి, చంద్రశేఖర్, రాష్ట్ర బిసి సెల్ కోఆర్డినేటర్ రఘు, 5వ జోన్ బిసి కోఆర్డినేటర్ నరసింహులు, రాష్ట్ర వాల్మీకి నాయకులు నాగరాజు, వై. నాగేశ్వరరావు యాదవ్, సత్రం రామకృష్ణ, కాసాని మహేష్ గౌడ్, నాయీబ్రాహ్మణ విశ్వబ్రాహ్మణ, కురువ, గౌడ, వడ్డెర,యాదవ, నాయి బ్రాహ్మణ విశ్వబ్రాహ్మణ విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

పురోగతి లేకపోతే చర్యలు

- కోడుమూరు అన్నింట్లో వెనుకంజ - కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

గృహ నిర్మాణాల్లో పురోగతి లేకపోతే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఎంపిడిఒలు, గృహ నిర్మాణ ఇంజినీర్లను హెచ్చరించారు. కోడుమూరు మండలం అన్నింట్లోనూ వెనుకంజలో నిలిచిందని ఎంపిడిఒపై అసహనం వ్యక్తం చేశారు. బుధవారం కలెక్టరేట్ నుంచి మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. హౌసింగ్‌కు సంబంధించి తుగ్గలి, ఆలూరు, ఆదోని, పెద్దకడబూరు, ఆదోని అర్బన్ మండలాల్లో గ్రౌండింగ్ శాతంలో వెనుకబడ్డాయని తెలిపారు. గత 10 రోజుల నుంచి తక్కువ గ్రౌండింగ్ చేసిన గూడూరు, కర్నూలు, కోసిగి, మద్దికెర, కోడుమూరు మండలాలు గ్రౌండింగ్ శాతంలో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పిఎంఎవై లబ్ధిదారుల అవార్డులకు సంబంధించి ఒక్క కోడుమూరు మండలంలో ఫొటోలు, వీడియో తీసి అప్‌లోడ్ చేయకపోవడంతో రాష్ట్రంలో కర్నూలు జిల్లా శాతం తక్కువగా నమోదయిందని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేసిన ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను సంబంధిత శాఖలకు త్వరగా స్వాధీనం చేయాలన్నారు. కన్సిస్టెంట్ రిథమ్‌కు సంబంధించి పాఠశాల తనిఖీల్లో మరింత పురోగతిని చూడాలని తెలిపారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి గ్రామాల్లో ఎందుకు వలసలు పెరుగుతున్నాయనే అంశంపై ప్రొఫార్మా రూపొందించినట్లు చెప్పారు. ఈ ప్రొఫార్మా ప్రకారం పంచాయతీ సెక్రటరీ, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ బృందాలుగా ఏర్పడి సర్వే చేసి వివరాలను సేకరించాలని ఆదేశించారు. కూలీలకు ఉపాధి కల్పించడంలో కల్లూరు, కోడుమూరు, పత్తికొండ, క్రిష్ణగిరి, దేవనకొండ, వెల్దుర్తి, ఆస్పరి మండలాలు నిర్దేశించిన లక్ష్యాలు సాధించడం లేదని తెలిపారు. ఈ మండలాల్లో నిర్దేశించిన లక్ష్యాలు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సృజన

ఆటో డ్రైవర్లపై పోలీసు దాడులు ఆపాలి

- ట్రాఫిక్ డీఎస్పీ వైఖరి మార్చుకోవాలి
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ దేశాయి - డిఆర్ఒకు వినతిపత్రం అందజేత
- కలెక్టరేట్ ఎదుట ఎపి ఆటో డ్రైవర్స్ యూనియన్ ఓల్డ్ సిటీ ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఆటో డ్రైవర్లపై పోలీసు దాడులను ఆపాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.గౌస్‌దేశాయి, ఓల్డ్ సిటీ కార్యదర్శి విజయ్ (రామాంజనేయులు) డిమాండ్ చేశారు. అలాగే ట్రాఫిక్ డీఎస్పీ వైఖరి మార్చుకోవాలని కోరారు. బుధవారం ఆటో యూనియన్ ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఆటో యూనియన్ ఓల్డ్ సిటీ అధ్యక్షులు రవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గౌస్ దేశాయి, సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్ దేశాయి, ఎం.విజయ్ (రామాంజనేయులు), జిల్లా నాయకులు షాజహాన్, ఆటో యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి పి.మహమూద్ మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ఆటోరంగంపై భారాలు వేస్తున్నాయని విమర్శించారు. ఆటో కార్మికులకు ఎలాంటి ప్రోత్సాహమూ ఇవ్వకగా కార్మికుల కడుపు కొట్టే రకంగా రోడ్డు భద్రత చట్టం పేరుతో రూ.వేలకు వేలు ఫైన్లు వేయడానికి జిఒ నెంబర్ ఎంఎస్ 21ని తెచ్చి కార్మికులపై భారాలు వేస్తున్నాయని మండిపడ్డారు. ఇటీవలి కాలంలో జిఒ నెంబర్ 31ని తీసుకొచ్చి రవాణా రంగం కుదేలయ్యే విధంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. కర్నూలు నగరంలో ట్రాఫిక్ డీఎస్పీ లేనిపోని ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేసి ఆటోలను సీజ్ చేసి ఆర్‌టిఒకు రాయడం వల్ల రూ.వేలు ఫైన్లు వేస్తున్నారన్నారు. ఆటో కార్మికులు ఫైన్లు కట్టుకోలేక ఆటోలను వదిలి ఉపాధి కోల్పోయి కుటుంబాలతో రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ డీఎస్పీ ఆలోచించి ఆటో కార్మికుల పట్ల సానుభూతి చూపెట్టాలని కోరారు. సిఐటియు నగర ఉపాధ్యక్షులు రామకృష్ణ, ఆటో యూనియన్ నాయకులు డి.కుమార్, త్యాగరాజు, రామ మద్దయ్య, వెంకట స్వామి, బడే బాష, నాగరాజు, బి.మధు, వందలాది మంది ఆటో కార్మికులు పాల్గొన్నారు.

డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేస్తున్న గౌస్‌దేశాయి, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు

త్రిపుల్ ఐటి డిఎం ను సందర్శించిన కేంద్రమంత్రి దేవ్‌సిన్హాచౌహాన్, తదితరులు

టిపుల్ ఐటిడిఎంలో కేంద్రమంత్రి పర్యటన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నగర శివారులలోని జగన్నాథగట్టు సమీపంలో ఉన్న ట్రిపుల్ఐటి డిఎం ను బుధవారం కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి దేవ్ సిన్హా చౌహాన్ సందర్శించారు. క్యాంపస్ లోపల ఉన్న లాబ్స్, హాస్టల్స్, అకడమిక్ బిల్డింగ్స్, డిపార్టుమెంట్స్, ప్లే గ్రౌండ్, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇండోర్ స్టేడియం, ఫెసిలిటీస్ అన్నిటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూ.300 కోట్లు పైచిలుకుతో 151 ఎకరాలలో ఈ విద్యాసంస్థను కర్నూలులో నిర్మించిందని తెలిపారు. తన మంత్రిత్వ శాఖ తరుపున ఈ విద్యా సంస్థకు 5జి యూజ్ ప్రయోగశాల ఇచ్చామని తెలిపారు. ఇనిస్టిట్యూట్ పురోగతి గురించి డైరెక్టర్ ప్రొఫెసర్ సోమయాజులును కేంద్ర మంత్రి అడిగి తెలుసుకున్నారు. డైరెక్టర్ ప్రొఫెసర్ సోమయాజులు ఇనిస్టిట్యూషన్ లోపల టెలికమ్యూనికేషన్ సిగ్నలింగ్ ఇబ్బందిగా ఉందని మంత్రి దృష్టికి తెచ్చారు. సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరి స్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇనిస్టిట్యూట్‌కు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా కేంద్ర ప్రభుత్వం తరపున సహాయపడతామని కేంద్ర మంత్రి భరోసా ఇచ్చారు. కేంద్ర మంత్రి మాట్లాడుతూ చుట్టూ ప్రహరీ గోడ, లోపలికి వెళ్లే దారిలో వీధి దీపాలు, హై పవర్ ఎలక్ట్రిక్ కేబుల్స్ ను తొలగించటం వంటి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ పర్యటనలో మంత్రి వెంట బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి, రాజ్యసభ మాజీ సభ్యులు టిజి వెంకటేష్ ఉన్నారు.

పత్తి పంటను పరిశీలించిన ఎఒ

ప్రజాశక్తి-సి బెళగల్

మండలంలోని అయా గ్రామాల్లో ఎఒ మల్లేష్ కుమార్ పత్తి పంటలను బుధవారం పరిశీలించారు. గులాబీ రంగు పురుగు ఉధృతి పెరిగిందని, అందుకు అధికారుల సలహాలు పాటించి పిచికారీ చేస్తే పంటలను కాపాడుకోవచ్చని అన్నారు. మండలంలో సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు.

డప్పు కళాకారుల హక్కుల కోసం పోరాటం: డికెఎస్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మాట్లాడుతున్న ఎపిడికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి.ఆనంద్‌బాబు

డప్పే ఆయుధంగా డప్పు కళాకారుల హక్కుల కోసం పోరాడుదామని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి. ఆనంద్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం కర్నూలుకార్మిక కర్షక భవన్‌లో ఎపిడికెఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్ అధ్యక్షతన డప్పు కళాకారుల జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సమావేశ ప్రారంభానికి ముందుగా సంతాప తీర్మానాన్ని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పెద్దబాబు ప్రవేశపెట్టారు. ఇటీవలకాలంలో మృతి చెందిన సంఘ సభ్యులకు సంతాప సూచికంగా మౌనంపాటించి నివాళులర్పించారు. ఎండి. ఆనంద్ బాబు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్.రాధాకష్ణ, ఎపిడికెఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్ లు మాట్లాడారు. దళిత డప్పు కళాకారులను ఏదో ఒక కారణం చెప్పి ప్రభుత్వం వివిధ రకాలుగా ఇబ్బంది పెట్టడం బాధాకరమన్నారు. ఎన్నో సంవత్సరాలు పోరాటాలు చేసి సాధించుకున్న డప్పు గుర్తింపు కార్డు, పెన్షన్లు, డప్పు, డ్రస్సు, గజ్జలు ఉచితంగా ప్రభుత్వమే ఇచ్చేలా సాధించుకున్నామన్నారు. 2013లో ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ కేంద్రంగా డప్పు కళాకారులకు ఇస్తున్న గుర్తింపు కార్డులను రాష్ట్రం విభజన అనంతరం విజయవాడ కేంద్రంగా ఇస్తున్న క్రమంలో మరోసారి ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టడంతో నేటి వరకు అన్ని జిల్లా కేంద్రంల లోని భాష సాంస్కృతిక శాఖ కార్యాలయాల నుండే పంపిణీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇతర కళాకారులతోపాటు, డప్పు కళాకారులు కూడా విజయవాడ కేంద్రంగా డప్పు కళాకారుల గుర్తింపు కార్డులు తీసుకోవాలని సిసిఎల్ఎ ప్రకటనతో డప్పు కళాకారులు గందరగోళానికి గురవుతున్నారన్నారు. నిరక్షరాస్యులైన దళితుల డప్పుకు ప్రభుత్వం ఇలాంటి ఆంక్షలు విధించడం దారుణమని అన్నారు. డప్పు గుర్తింపు కార్డుల విషయంలో డప్పు కళాకారుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం అవుతుందని అన్నారు. డప్పు కళాకారుల అన్ని రకాల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న డప్పు కళాకారులందరిని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామనిహెచ్చరించారు

టిడిపితోనే ఉద్యోగ భవిష్యత్తు : గౌరుచరిత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వస్తేనే ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆ పార్టీ పాణ్యం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు అర్బన్ 29వ వార్డు కస్తూరి నగర్ నందు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ప్రజావేదిక కార్యక్రమంలో పథకాల గురించి గౌరు చరిత రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించారు. నంద్యాల పార్లమెంటు మహిళ అధ్యక్షురాలు కె. పార్వతమ్మ, వార్డ్ ఇంచార్జి శ్రీనివాసరావు, వార్డ్ నాయకులు రామకృష్ణ, గోవిందు, శీను, బాషా, అర్బన్ నాయకులు సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ యన్ వి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

37 వ వార్డులో... కల్లూరు అర్బన్ 37 వ వార్డు ఉల్చాల రోడ్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో సమస్యలు తెలుసుకుంటూ రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రజలకు టిడిపి పథకాల గురించి వివరించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. నంద్యాల పార్లమెంటు మహిళ అధ్యక్షురాలు కె.పార్వతమ్మ, 37వ వార్డు ఇంచార్జి కృష్ణ వెనమ్మా, క్లస్టర్ ఇంచార్జి జనార్ధన్ ఆచారి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేశ్ గౌడ్, అర్బన్ నాయకులు నాగేశ్వరరావు, ధనుంజయ, లక్ష్మీపురం రాధాకృష్ణారెడ్డి, ఖాదర్ పాల్గొన్నారు.

కొత్తపేట రైతు బజార్‌ను సందర్శించిన టి జి భరత్

అద్దెలు తగ్గించాలని అంగళ్ల మహిళలు విజ్ఞప్తి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

మార్కెట్‌లో మహిళ సమస్యలు వింటున్న టిజి.భరత్

తెలుగుదేశం ప్రభుత్వం వస్తే రైతు బజార్లో అంగళ్ల అద్దెలు నియంత్రణలో ఉంచుతామని కర్నూలు నియోజకవర్గ ఆ పార్టీ ఇంచార్జి టిజి భరత్ అన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని కొత్తపేట రైతు బజార్‌ను టిజి భరత్ సందర్శించారు. అక్కడ కూరగాయలు, పండ్లు అమ్ముకుంటున్న వారితో మాట్లాడారు. మహిళలు వారి సమస్యలను టిజి భరత్ తో చెప్పుకున్నారు. ప్రతి రోజూ రైతు బజార్ అధికారులకు తాము రుసుము చెల్లిస్తు న్నామని..చెల్లించాల్సిన రుసుము కంటే ఎక్కువగా చెల్లించాలని ఇప్పుడు తమపై ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలలకు ఒక సారి రుసుములు పెంచుకుంటూ పోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. టిజి భరత్ రైతు బజార్ ఎస్టేట్ అధికారిణితో ఫోన్లో మాట్లాడి అధిక రుసుం వసూలు చేయడంపై ఆరా తీశారు. నిబంధనల ప్రకారం ఎంత మేర వసూలు చేయాలన్న దానిపై ఆర్డర్ కాపీ తమకు అందజేయాలని కోరారు. ధరలు పెంచడంతో అంగళ్ల నిర్వాహకులపై పడుతున్న భారం గురించి ఆమె దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం టిజి భరత్ మీడియాతో మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అయ్యాక రైతు బజార్లో ఎక్కువ రుసుం వసూలు చేయకుండా చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు.

సమావేశంలో మాట్లాడుతున్న పి.నిర్మల

ప్రజారక్షణ భేరి మహా ప్రదర్శనను జయప్రదంచేయండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : ఈనెల 15న సిపిఎం ఆధ్వర్యంలో విజయవాడలో చేపట్టిన మహా ప్రదర్శన, భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం కార్మిక కర్షక భవన్‌లో సిఐటియు న్యూ సిటీ నగర కమిటీ అన్ని కార్మిక సంఘాలతో సమావేశం నిర్వహించింది. సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్. రాధాకృష్ణ,శ్రామిక మహిళా సంఘం నాయకులు పి. నిర్మల , సిఐ టియు నగర కార్యదర్శి సిహెచ్. సాయిబాబా, మార్కెట్ యార్డ్ గౌరవ అధ్యక్షులు టి.రాముడు కార్మికులనుద్దేశించి మాట్లాడారు. ప్రజారక్షణ భేరి బస్సుయాత్ర ముగింపుగా విజయవాడలో కార్మిక, కర్షక, రైతు, ప్రజా ప్రద ర్శన, భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారని ఈ బహిరంగ సభలో సిపిఎం 30రకాల ప్రణాళికతో కూడిన ప్రజా డిమాండ్లను ప్రవేశపెడు తారన్నారు. కార్మిక, కర్షక,రైతు, ప్రజల సంక్షేమం గురించి పాలించే ప్రభుత్వాలు ఏమి చేయవచ్చు, ఎలా చేయాలి, అని చెబుతూ సిపిఎం ప్రజా ప్రణాళికను ప్రవేశపెడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అను సరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజలను చైతన్య పరు స్తూ, అవగాహన కల్పించేందుకు ప్రజారక్షణ భేరి కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నగర అధ్యక్షులు కె.సుధాక రప్ప, జి.యేసు, మార్కెట్ యార్డు అధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు, మనో హర్, వలి,వేర్‌హౌస్ హమాలి యూనియన్ అధ్యక్షులు ఇ. విజయుడు, ఎన్.జయన్న, చెన్నయ్య, నవత ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ నాయకులు రామ చంద్రుడు, మిన్నల్లా, దేవరాజు, మౌలాలి, మధు, ఐ.రాజు, రోషన్న పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గారూ..పించన్ ఇచ్చి ఆదుకోండి

ప్రజాశక్తి సి బెళగల్

ఎమ్మెల్యే గారూ పించన్ ఇచ్చి ఆదుకోవాలని సి బెళగల్ కు చెందిన బోయ మారెమ్మ గడపగడపలో భాగంగా వేడుకొన్నారు. కొడుకులు కోడళ్ళు చనిపోయారని, నా వయసు 96 అని మనవళ్లు, మనవరాళ్లు చూసుకొంటున్నారని పించన్ కోసం అర్జీంచినా ఆదుకొనేవారు లేరని ఆమె వాపోయారు. ఎమ్మెల్యే స్పందించి సిబ్బందికి ఆదేశాలు జారీచేసి గడపగడప వినతులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు.

వృద్ధురాలికి పింఛన్ ఇప్పిండానికి ఎమ్మెల్యే హామీ ....

విద్యాసంస్థల బంద్ విజయవంతం...

ప్రజాశక్తి - చిప్పగిరి

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను ఆపాలని, కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను ఆపాలని చేపడుతున్న ఉద్యమం వెయ్యి రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో చిప్పగిరి, నగరడోణ, నేమకల్, బెల్డోణ గ్రామాల్లో ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థల బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మైనా మాట్లాడారు. విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు అనే నినాదంతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయివేట్‌కు కారు చౌకగా అప్పగించాలని చూస్తోందని విమర్శించారు. దేశానికి, రాష్ట్రానికి ఆదాయం సమకూరుస్తూ, నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తోందని తెలిపారు. రూ.3 లక్షల కోట్ల ఆదాయం ఉన్న విశాఖ ఉక్కును కేవలం రూ.13 వేల కోట్లకు అమ్మకానికి పెట్టడం దేశ ద్రోహమని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ఇంత ద్రోహం చేస్తున్నా అధికారంలో ఉన్న వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేనలు మోడీకి భజన చేస్తున్నాయని తెలిపారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు ఉక్కు కార్మికులు చేస్తున్న పోరాటం 1000 రోజులకు చేరుకుందన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని కోరారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేకపోతే వచ్చే ఎన్నికల్లో అటు కేంద్ర ప్రభుత్వానికి, ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతున్నారని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు అజీర సందస్, ఉమేష్, ఎఐఎస్ఎఫ్ నాయకులు మధు పాల్గొన్నారు. **ఆలూరులో** పాటు గ్రామాల్లో ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. డివైఎఫ్ఐ జిల్లా నాయకులు గోవర్ధన్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరంగ, ఎఐవైఎఫ్ జిల్లా సమితి సభ్యులు మునిస్వామి, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు పోతురాజు, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పరమేష్, రవి, బసవరాజు, హరికృష్ణ, బీరప్ప, వీరస్వామి, ఎఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు దుర్గప్రసాద్ పాల్గొన్నారు. **దేవనకొండ** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో బంద్ నిర్వహించారు. డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కె.శ్రీనివాసులు, డివైఎఫ్ఐ నాయకులు ఉపేంద్ర, సింహాద్రి, రాఘవేంద్ర, అశోక్, వీరేంద్ర పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** మండలం పెద్దహరివాణం, సంతేకుడ్లూరు, హానవాల్ గ్రామాల్లో ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు బండి లోకేష్, రవి, వాసు, అనిల్, అభి, రాజశేఖర్ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో బంద్ నిర్వహించారు. **హొళగుంద** మండలంలోని హొళగుంద, హెబ్బటం, గజ్జెహళ్లి, ఇంగళదహాల్, ఎల్లార్తి, సులువాయి, లింగంపల్లి, ఎమ్.డి.హళ్లి, పెద్దగోనెహాల్ గ్రామాల్లో విద్యాసంస్థల బంద్ చేపట్టారు. టిఎన్ఎస్ఎఫ్ మద్దతు తెలిపింది. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, ఎఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సతీష్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, మల్లికార్జున, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా నాయకులు తిక్కస్వామి, నాయకులు గంగాధర్, పంపాపతి, గాది, గోవర్ధన్, బసవరాజు, మల్లి, యువరాజు, అమీర్ పాల్గొన్నారు. **ఆదోనిలో** వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఆదోనిలోని భీమాస్ సర్కిల్‌లో పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి నాగరాజ్, ఎఐవైఎఫ్ జిల్లా జాయింట్ సెక్రటరీ గిరిమల్లప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, పిడిఎస్ఒ రాష్ట్ర నాయకులు తిరుమలేష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు అఖండ, బిడిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రమేష్, పిడిఎస్‌యు జిల్లా కోశాధికారి సోమ మాట్లాడారు. నాయకులు లింగప్ప, రమేష్, భాదర్, అశోక్, మల్లి, వీర, గౌస్, శశి, కిరణ్, శివ, సాయి, లక్ష్మిరెడ్డి, రఘువేల్ పాల్గొన్నారు. **గోనెగండ్లలో** బంద్ చేపట్టారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వీరన్న, ఎఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్, తాలూకా అధ్యక్షులు మునిస్వామి, విద్యార్థి సంఘాల నాయకులు ఏలియా, మురళి, గణేష్, నంది కుమార్, గంగాధర్, శివాజీ, మునిప్రసన్న, వంశీ, శరత్, రాఘవ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలో వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సర్కిల్‌లో ధర్నా చేపట్టారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి విజయ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కారదర్శి విజయేంద్ర, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి మహేంద్ర బాబు, ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాజేష్, పిడిఎస్ఒ తాలూకా నాయకులు సురేంద్రబాబు, వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల నాయకులు రంగస్వామి, రామకృష్ణ, భాదర్, నరసింహారెడ్డి, వీర ప్రతాప్, సురేష్, రమేష్, రవి, దస్తగిరి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

చిప్పగిరిలో మాట్లాడుతున్న నాయకులు

ఆలూరులో మాట్లాడుతున్న గోవర్ధన్

ఆదోనిలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఎమ్మిగనూరులో ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

హంద్రీనీవా నుంచి సాగునీరివ్వాలి

- హంద్రీనీవా ద్వారా మండలంలోని చెరువులకు నీరు నింపాలి
- రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ
- సాగు నీటి కోసం 30 గంటల నిరవధిక దీక్ష ప్రారభం

ప్రజాశక్తి- దేవనకొండ

గుండ్లకొండ దగ్గర హంద్రీనీవాకు స్లూయిజ్ ఏర్పాటు చేసి కోటకొండ, మాచాపురం గ్రామాల వరకు సాగునీరు ఇవ్వాలని రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్ డిమాండ్ చేశారు. మండలంలోని చెరువులన్నింటికీ హంద్రీనీవా ద్వారా నీరు మళ్లించాలని డిమాండ్ చేశారు. రైతుసంఘం, వ్యకాస ఆధ్వర్యంలో బుధవారం పాత తహశీల్దార్ కార్యాలయం ఎదుట 30 గంటల నిరవధిక దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను రామకృష్ణ ప్రారంభించారు. రైతు సంఘం మండల కార్యదర్శి సూరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో సాగునీటికి అనేక అవకాశాలు ఉన్నాయని, పాలకుల చిత్తశుద్ధి లోపం, బాధ్యతరాహిత్యం వల్ల మండల ప్రజలు నిత్యం కరువు, కాటకాలకు గురవుతున్నారని తెలిపారు. మండలంలోని ఎగువ గ్రామాలైన గుండ్లకొండ, గుడిమిరాళ్ల, బంటుపల్లి, బేతపల్లి, చెల్లెల చెలిమిల, బండపల్లి, కోటకొండ, వెంకటాపురం, పల్లె దొడ్డి, బురకుంట, మాచాపురం గ్రామాలకు సాగునీటి కోసం గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రావిటీ కింద 20 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే అవకాశం ఉందని తెలిపారు. గుండ్లకొండ, గుడిమిరాళ్ల, నెమళ్ల బండ, తుమ్మలచెరువు, బంటుపల్లి చెరువు, బండపల్లి చెరువు, కోటకొండ చిన్నోని చెరువు, మాచాపురం పెద్ద చెరువు, నేలతలమర్రి చెరువు, బుర్రకుంట గ్రామాల చెరువులకు హంద్రీనీవా ద్వారా నీరు మళ్లించవచ్చని చెప్పారు. అధికారం కోసం అనేక హామీలు ఇచ్చిన నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను మరిచి ఏమీ తెలియనట్లు నటిస్తున్నారని విమర్శించారు. ఏటా కరువుతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ప్రకృతి నిరాదరణకు గురవుతూ రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మండలంలో ప్రతి ఎకరాకూ నీరు ఇచ్చే అవకాశం ఉందని, ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రెండేళ్ల కరువు నేపథ్యంలో మండలంలో ఆత్మహత్యలు పెరుగుతున్నాయని, మండలంలో జరిగే ప్రతి రైతూ ఆత్మహత్య ప్రభుత్వ హత్య అని పేర్కొన్నారు. హంద్రీనీవా నుంచి గ్రామాలకు సాగునీరు ఇచ్చేవరకు, ప్రతి చెరువుకు నీరు మళ్లించే వరకు రైతు సంఘం, వ్యకాస పోరాటాలు చేస్తాయని, ఉద్యమాన్ని దశలవారీగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతులతో ప్రభుత్వ కార్యాలయం దిగ్బంధనం చేపడతామని, జరగబోయే ఉద్యమాలకు ప్రభుత్వానిదే బాధ్యత అని పేర్కొన్నారు. సిఐటియు మండల కార్యదర్శి అశోక్, వ్యకాస మండల కార్యదర్శి మహబూబ్ బాష, సీనియర్ నాయకులు బజారి, డివైఎఫ్ఐ నాయకులు శ్రీనివాసులు, రైతుసంఘం నాయకులు సుంకన్న, సుధాకర్, మార్కండేయులు దీక్షలో కూర్చున్నారు. ప్రజాసంఘాల నాయకులు యూసుఫ్ బాష, రాయుడు, మహేంద్ర, సింహాద్రి, పాండు, నాగేంద్ర, రమేష్, నాగేష్‌తో పాటు బండపల్లి, గుడిమిరాళ్ల, గుండ్లకొండ రైతులు కృష్ణ, కౌలుట్ల, ఓబయ్య, బజారి పాల్గొన్నారు.

దీక్షల్లో మాట్లాడుతున్న రామకృష్ణ

బాబుతోనే రాష్ట్రాభివృద్ధి

- టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే టిడిపి అధినేత చంద్రబాబుతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. బుధవారం మండలంలోని విరుపాపురంలో మీనాక్షినాయుడు, ఆదోనిలోని కార్వాన్‌పేటలో టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి టిడిపి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 20 లక్షల మంది యువతకు ఉపాధి, రూ.3 వేలు నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకూ ఏటా రూ.20 వేలు, ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు, ప్రతి విద్యార్థికి రూ.15 వేలు, ప్రతి స్త్రీకి నెలకు రూ.1500, ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు ఉచితం, స్త్రీలందరికీ ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారని తెలిపారు. కక్ష సాధింపులతోనే ముఖ్యమంత్రి జగన్ ప్రతిపక్ష నాయకులను జైలుకు పంపడం పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. నాయకులు రంగన్న, రామస్వామి, బుద్ధారెడ్డి, ఇక్బాల్, షేకన్న, వెంకన్న, ప్రతాపరెడ్డి, అల్తాఫ్, ఇంతియాజ్, మాజీ కౌన్సిలర్ బాలాజీ, శ్రీనివాసులు ఉన్నారు.

ప్రజలకు వివరిస్తున్న మీనాక్షి నాయుడు

మాట్లాడుతున్న ఉమాపతి నాయుడు

వైసిపి పాలనలో

విపరీతంగా పెరిగిన ధరలు

- టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

వైసిపి పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి విమర్శించారు. బుధవారం మండలంలోని చౌటుపల్లి, మాలపల్లి గ్రామాల్లో 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో కందిపప్పు, మంచి నూనె వంటి నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, సామాన్యులు బతికే అవకాశం లేదని పేర్కొన్నారు. పెట్రోలు, డీజిల్ ధరల్లో కర్ణాటక రాష్ట్రానికి, ఆంధ్ర రాష్ట్రానికి రూ.10 వ్యత్యాసం ఉందని చెప్పారు. గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని, రోడ్లు, తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. తాను ఓటు అడిగేందుకు రాలేదని చెప్పారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500, ప్రతి ఇంటికీ 3 ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తామని తెలిపారు. పింఛన్లను రూ.4 వేలు చేస్తామని, చదువుకున్న యువతకు నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు ఇస్తామని చెప్పారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటే అంతమందికి ఏడాదికి రూ.15 వేల చొప్పున ఇస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డికి మూడు సార్లు అవకాశం ఇచ్చారని, తనకు ఒక్క సారి అవకాశం ఇవ్వాలని కోరారు. మరో ఆరు నెలల్లో వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, గోపాల్ రెడ్డి, మాలపల్లి మాజీ సర్పంచి చావిడి వెంకటేష్, అమర్‌నాథ్ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, సూగూరు భాస్కర్ రెడ్డి, రోగప్ప పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

రైల్వే, విద్యుత్ శాఖల ప్రయివేటీకరణను వ్యతిరేకిద్దాం : సిఐటియు

ప్రజాశక్తి - ఆదోని

కేంద్ర ప్రభుత్వ సంస్థలు రైల్వే, విద్యుత్ శాఖలను ప్రయివేటీకరించడాన్ని వ్యతిరేకించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు కోరారు. బుధవారం ఆదోనిలోని సుందరయ్య భవన్‌లో తిప్పన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రయివేటీకరణతో ప్రజలపై భారాలు పడడమే కాకుండా భావితరాలకు ఉద్యోగావకాశాలు లేకుండా పోతాయని అన్నారు. 23న దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్ల ముందు ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. నాయకులు పిఎస్.గోపాల్, ఉపాధ్యక్షులు వీరన్న, కోశాధికారి మహానంద రెడ్డి, డి.లక్ష్మన్న, నాయకులు కృష్ణమూర్తి, హనుమంతు, వెంకటమ్మ, సోమక్క, ఉరుకుందు, క్రిష్టప్ప, నీలకంఠ, రంగ, గోవిందు, చాంద్ బాష, నరసప్ప పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అంజిబాబు

బాధ్యతగా పని చేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆదోని రూరల్

బాధ్యతగా విధులు నిర్వహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి సూచించారు. బుధవారం ఆదోని మున్సిపాలిటీలోని విరుపాపురం గ్రామంలో 187 మంది పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కరోనా సమయంలో పారిశుధ్య కార్మికులు చూపిన చొరవ ప్రశంసనీయమన్నారు. ప్రతేడాదిలాగే కార్మికులకు దుస్తులు పంపిణీ చేసినట్లు చెప్పారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తెలంగాణలో ఉన్న సూర్యాపేటలాగా ఆదోనిని కూడా పరిశుభ్రంగా ఉంచాలని, నంద్యాలతో పోలిస్తే ఆదోని పెద్దదని, ఆదోనిలో మున్సిపాలిటీ కార్మికులు తక్కువగా ఉన్నారని తెలిపారు. అధికారులతో మాట్లాడి కార్మికులను పెంచుతామన్నారు. మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ హరినాథ్ పాల్గొన్నారు.

బట్టలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

IN THE COURT OF THE SECOND ADDITIONAL DISTRICT JUDGE OF KURNOOL AT ADONI
EP 51/2020 A.A.20/2019

Between:
M/S Shriram Transport Finance co ltd reptd by its Gpa holder, Guntakal. ...DECREE HOLDER

VERSUS

1.Thayar Vali
2. M.Girappa. ...Judgment Holders

Notice

To.
JDR No.1and 2
1.T.Thayar Vali s/o Basheer. muslim, aged about 40 years, H.No.3/93. Jumma Masid Alur mandal Kurnool District.
2. M.Girappa s/o Neclingamma Hindu, aged about 39 years, H.No.3-79, Kurukundu village Muddanageri Near Hanuman Temple Kurnool. ...Judgment Holders

Sir,
Plaintiff has filed the above case for declaration of title in respect of plaint schedule property. Take notice that honorable court has ordered substitute service of summons to you. You have to appear before the above mentioned court on 10.11.2023 at 10.30 am, either personally or through your advocate and file objections if any. Otherwise the case will be decided exparte.

C.Giridhar
Advocate for DECREE HOLDER

వివరాలు వెల్లడిస్తున్న నాయకులు

ప్రతి పేదవాడికీ సంక్షేమ పథకాలు

- వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ జయమనోజ్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

వార్డుల్లోని సచివాలయ పరిధిలో రూ.20 నుంచి 30 కోట్ల వరకు సంక్షేమ పథకాల కింద ప్రతి పేదవాడికీ అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ జయమనోజ్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆదోనిలోని 13, 14వ వార్డుల్లో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంతతో కలిసి తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే ప్రజలను మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. వైసిపి పట్టణ అధ్యక్షులు బి.దేవా, స్టేట్ డైరెక్టర్ రేణుక శ్రీలక్ష్మి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు, రహీం, కిట్టు, కౌన్సిలర్లు చలపతి, రామలింగేశ్వర్, సన్నీ, శ్రీనివాస్ రెడ్డి, మణి, కోదండ, శీన, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, రఘునాథ్ రెడ్డి, వీరేష్, వైపి.మంజు రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

'నాకు న్యాయం చేయండి'

ప్రజాశక్తి - కోసిగి

గత 20 ఏళ్లుగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా ఇంతవరకు ఆన్‌లైన్‌లో తన పేరు నమోదు కాలేదని, సాగులో లేని వారి పేర్లు నమోదయ్యాయని, తనకు న్యాయం చేయాలని కోసిగికి చెందిన జకినిగేని శాంతమ్మ కోరారు. బుధవారం కోసిగి తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన 'జగనన్నకు చెబుదాం'లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తనకు భర్త, నలుగురు పిల్లలు ఉన్నారని తెలిపారు. గత 20 ఏళ్లుగా పొలం సర్వే నెంబర్ 425లో ఎకరా 30 సెంట్ల ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని చెప్పారు. తాను సాగు చేసుకుంటున్న భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించి పట్టా ఇవ్వాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని తెలిపారు. పైగా సాగులో లేని వారి పేర్లు ఎక్కించారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి భూమిపై నమోదైన వారి పేర్లను తొలగించి తన పేరు నమోదు చేసి న్యాయం చేయాలని కోరారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశులు

ప్రజాశక్తి - కౌతాళం

ఈనెల 15న విజయవాడలో నిర్వహించే ప్రజా రక్షణ భేరి మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె.వెంకటేశులు, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య కోరారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈఏడాది రాష్ట్రంలో కరువు విలయ తాండవం చేస్తుంటే ముఖ్యమంత్రి జగన్ చాలా తేలికగా తీసుకుని కరువు అంత పెద్దగా లేదు.. మామూలుగా ఉందని మాట్లాడడం తగదన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఈ రకంగా మాట్లాడడం సరైంది కాదని తెలిపారు. రాష్ట్రంలో 26 వేల లక్షల ఎకరాల భూమి విత్తనం వేయకుండా బీడుగానే ఉందని చెప్పారు. ఇది తాము చెప్పడం కాదని, ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని తెలిపారు. కరువు మండలాల్లో సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈఏడాది మొదట్లో కురిసిన వర్షాలకు రైతులందరూ పత్తి, వేరుశనగ, ఆముదము, కొర్ర, సజ్జ, కంది, మిరప తదితర పంటలు సాగు చేశారని తెలిపారు. ఈఏడాది ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లో వర్షాలు కురవలేదని చెప్పారు. రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా ఎండిపోయాయని, రైతులు పెట్టుబడి పెట్టి అప్పుల పాలై దిగుబడి రాక ఇతర ప్రాంతాలకు వలసలు పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి రైతులకు ఎకరాకు రూ.50 వేలు, మిరప రైతులకు రూ.లక్ష ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల నాయకులు వెంకటేష్, రామలింగ, వీరేష్, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వీరేష్, వెంకన్న, రామకృష్ణ పాల్గొన్నారు.

గోడపత్రికను విడుదల చేస్తున్న నాయకులు

ముగిసిన సామాజిక తనిఖీ ప్రజావేదిక

- రూ.58,206 రికవరీ

మాట్లాడుతున్న పీడీ అమర్‌నాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలో నిర్వహించిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక బుధవారం ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన 28 పనుల నుంచి రూ.31,106 రికవరీకి ఆదేశించామని ఉన్నతాధికారులు తెలిపారు. అలాగే రికార్డులు సరిగా నిర్వహించకపోవడం, పద్దులు సక్రమంగా రాయకపోవడంతో రూ.27,100 పెనాల్టీ విధించామని, మొత్తం 58,206 రికవరీకి ఆదేశించినట్లు చెప్పారు. మండలంలోని వివిధ గ్రామాల్లో హార్టికల్చర్ కింద పండ్ల తోటల పెంపకానికి రైతులకు పంపిణీ చేసిన మొక్కల్లో నీరందక లేదా తెగుళ్లు, పురుగుల కారణంగా కనిపించని రూ.10,25,369 విలువ చేసే మొక్కలను 42మంది రైతులు తిరిగి 15 రోజుల్లోపు తిరిగి నాటుకొని ఫొటోలు అప్‌లోడ్ చేయాలని, లేకపోతే అంతే విలువ చేసే నగదును తిరిగి రికవరీ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ వారు గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణానికి వినియోగించిన సిమెంటుకు సంబంధించి రూ.2,14,563లను 15 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని, లేదా సిమెంట్ బస్తాలనైనా చూపాలని చెప్పారు. లేకపోతే సంబంధిత సిబ్బందికి నోటీసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీడీ అమర్‌నాథ్‌రెడ్డి, ఏపీడీ అలీపీరా, జిల్లా విజిలెన్స్ అధికారి లోకేశ్వర్, ఎఒ విజయలక్ష్మి, నాణ్యత ప్రమాణాల అధికారి నూర్ అహ్మద్, సిబ్బంది ఆదినారాయణ, ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్, ఎపిఒ మహ్మద్ బాష, ఈసి ఉస్మాన్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి - మంత్రాలయం

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని భార్గవి స్కూల్ గేమ్స్‌లో పతకం సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు హంపయ్య తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత అక్టోబర్ 11న కర్నూలులోని అవుట్‌డోర్ స్టేడియంలో జరిగిన జిల్లా ఫుట్‌బాల్ స్కూల్ గేమ్స్ జిల్లాస్థాయి సెలక్షన్స్‌లో ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. అక్కడే కోచింగ్ క్యాంపులో ఉంటూ చక్కటి ప్రతిభ కనబరుస్తూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. 67వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫుట్‌బాల్ పోటీలు ఈనెల 4, 5, 6న ఎమ్మిగనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగాయని తెలిపారు. జిల్లా జట్టు తరఫున పాల్గొని చక్కటి ప్రతిభ కనబరుస్తూ రాష్ట్రస్థాయిలో మూడో స్థానం (కాంస్యం) పతకం సాధించినట్లు చెప్పారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన భార్గవికి డిఇఒ రంగారెడ్డి బహుమతి ప్రదానం చేసినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో మూడో స్థానం సాధించిన నేపథ్యంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని భార్గవిని అభినందించారు. ఉపాధ్యాయులు రామన్న, విఠోబరావు, ఉపాధ్యాయులు ఉమా, సంధ్య, వరలక్ష్మి, అమీనమ్మ, పుష్పలత, సుభాషిని పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న సిబ్బంది

'విశ్వరూప మహాసభ'ను జయప్రదం చేయండి : ఎంఆర్‌పిఎస్

ఎమ్మిగనూరు : ఈనెల 11న హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ జి.ఆనంద్ చైతన్య మాదిగ కోరారు. బుధవారం ఎంఆర్‌పిఎస్ కార్యాలయంలో గోడపత్రికను విడుదల చేశారు. నాయకులు గువ్వలదొడ్డి ఆరెకంటి రవికుమార్ మాదిగ, కందనాతి నరసన్న, బైలుప్పుల వాసు, చిన్నన్న, హాలహర్వి ప్రభాకర్, దుబ్బన్న, భాస్కర్, చిన్న నరసన్న పాల్గొన్నారు.

జగన్‌కు వినతిపత్రం అందజేస్తున్న మారయ్య

ముఖ్యమంత్రి దృష్టికి ప్రత్యేక తూము నిర్మాణం : వైసిపి

ప్రజాశక్తి - చిప్పగిరి

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ సహకారంతో ప్రత్యేక తూము విషయమై ముఖ్యమంత్రి జగన్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు వైసిపి కన్వీనర్ జూటూరు మారయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. హంద్రీనీవా కాలువ నుంచి ఆలూరు బ్రాంచి కాలువకు సాగునీరు వెళ్లేందుకు ప్రత్యేక తూము ఏర్పాటు చేయాలని ఎన్నో ఏళ్లుగా ప్రజా ప్రతినిధులు ప్రయత్నిస్తూనే ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతు భరోసా నిధులను విడుదల చేసేందుకు సత్యసాయి జిల్లా పుట్టపర్తికి వచ్చిన సందర్భంగా విన్నవించినట్లు చెప్పారు. ప్రత్యేక తూము ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నప్పటికీ సాధ్యం కాలేదన్నారు. సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన సందర్భంగా ఆయన ఉన్నతాధికారులకు ప్రత్యేక తూముపై పూర్తి నివేదికను ఇవ్వాలని ఆదేశించారని తెలిపారు. త్వరలోనే అడ్డంకులన్నీ తొలగి ప్రత్యేక తూము నిర్మాణం చేపడతామని చెప్పారు. ఆయకట్టు రైతులందరికీ లబ్ధి చేకూరుతుందన్నారు. వైసిపి నాయకులు లాలు స్వామి పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

ఆదోనిరూరల్ : కర్ణాటక మద్యాన్ని అక్రమంగా తీసుకొచ్చి అమ్మడానికి ప్రయత్నిస్తున్న నిందితుని బుధవారం పోలీసులు పట్టుకున్నారు. అతడి నుంచి 960 (10 బాక్సులు) టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దతుంబలం ఎస్ఐ బి.చిన్న పీరయ్య మాట్లాడారు. డీఎస్పీ శివనారాయణ స్వామి సూచనల మేరకు, ఆదోని రూరల్ సిఐ జి.నిరంజన రెడ్డి స్వీయ పర్యవేక్షణలో తన సిబ్బందితో కలిసి కర్ణాటక మద్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. పెద్దతుంబలం గ్రామం ఊరి బయట కోసిగి ఎక్స్ రోడ్ వద్ద కర్ణాటక మద్యాన్ని మోటార్ సైకిల్‌పై సరఫరా చేస్తున్న కోసిగి మండలం చిన్నభూంపల్లి గ్రామానికి చెందిన బోయ మాధవరం నరసింహుడును అరెస్టు చేశామన్నారు. మోటార్ సైకిల్‌ను సీజ్ చేసి అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. సిబ్బంది ప్రదీప్, వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE SECOND ADDITIONAL DISTRICT JUDGE OF KURNOOL AT ADONI
EP 46/2020 AA 400/2017

Between:-
M/S Shriram Transport Finance co ltd reptd by its Gpa holder, Guntakal. ...Decree Holder

VERSUS

1. B.Nagaraju
2. B. Keshanna. ...Judgment Holders

Notice

To.
JDR No. 1 and 2
1.B.Nagaraju S/o Hanumanthu, Hindu, aged about 40 years, H.No.2- 108, Marakattu village Alur mandal. Kurnool District.
2. B.Keshanna s/o B.Thippanna, Hindu, aged about 40 years, H.No.2-94, Hulebeedu village Alur mandal, Kurnool District. ...Judgment Holders

Sir,
Plaintiff has filed the above case for declaration of title in respect of plaint schedule property. Take notice that honorable court has ordered substitute service of summons to you. You have to appear before the above mentioned court on 10.11.2023 at 10.30 am, either personally or through your advocate and file objections if any. Otherwise the case will be decided exparte.

C.Giridhar
Advocate for DECREE HOLDER

IN THE COURT OF THE SECOND ADDITIONAL DISTRICT JUDGE OF KURNOOL. AT ADONI
EP 40/2020 AA 399/2017

Between:-
M/S Shriram Transport Finance co Ltd reptd by its Gpa holder,Guntakal. ...Decree Holder

VERSUS

1. G.Gadhilingappa
2. B. Mallikarjuna. ...Judgment Holders

Notice

To.
JDR No. 1 and 2
1.G.Gadhilingappa s/o G.Chinna Bheemanna, Hindu, aged about 40 years, H.No.2/57, Karadiguddam village Alur mandal, Kurnool District.
2. B.Mallikarjuna s/o B.Sunkanna, Hindu, aged about 40 years, H.No.2/116-A, Molagavali village Alur mandal, Kurnool District. ...Judgment Holders

Sir,
Plaintiff has filed the above case for declaration of title in respect of plaint schedule property. Take notice that honorable court has ordered substitute service of summons to you. You have to appear before the above mentioned court on 10.11.2023 at 10.30 am, either personally or through your advocate and file objections if any. Otherwise the case will be decided exparte.

C.Giridhar,
Advocate for DECREE HOLDER

విద్యాసంస్థల బంద్ విజయవంతం

- స్వచ్ఛంధంగా అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు మూసివేత
- నంద్యాలలో విద్యార్థి, యువజన సంఘాల నాయకుల అరెస్టు, విడుదల

ప్రజాశక్తి - నంద్యాల

విశాఖ స్టీల్ పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలని, కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధనకు ఉద్యమించాలని పిలుపులో భాగంగా నంద్యాల జిల్లా వ్యాప్తంగా బుధవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయింది. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛంధంగా మూసివేసి బంద్‌లో పాల్గొన్నాయి. శ్రీశైలం మండలం సుండిపెంటలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. నంద్యాలలో బంద్ అనంతరం శాంతియుతంగా నిరసన చేస్తున్న వామపక్ష విద్యార్థి యువజన సంఘాల నేతలను పోలీసులు అరెస్ట్ చేసి 2వ పట్టణ పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం బేషరతుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు ఎస్ఎండి రఫీ, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ రాముడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనంజయుడు, ఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిన్న, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ, ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి నాగార్జున, ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడారు. 32 మంది విద్యార్థి యువజనల ప్రాణత్యాగాలతో ఏర్పాటు చేసుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలనుకోవడం దారుణమన్నారు. దీనికి వ్యతిరేకంగా వామ పక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కార్మికులు అనేక ఉద్యమాలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఈ నెల 8 నాటికి కార్మికులు చేస్తున్న నిరాహార దీక్షలు 1000 రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ చేపట్టినట్లు తెలిపారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపయోగపడుతున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ, పార్లమెంట్ నిర్మాణానికి కూడా ఉక్కును అందించిన ఫ్యాక్టరీని ఎలా ప్రైవేటీకరణ చేస్తారని ప్రశ్నించారు. ప్రధాని మోడీ ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఆయా రాష్ట్రాలలో తమకు అనుకూలంగా, వ్యతిరేకంగా ద్వంద వైఖరి అవలంభిస్తున్నారని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తామని పార్లమెంట్ సాక్షిగా చెప్పుతూ వచ్చే నెల ఎన్నికలు జరుగుతున్న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఉన్న ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కృషి చేస్తామని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటన పట్ల వారి వైఖరి ఏమిటో అర్థం అవుతుందని అన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కడపలో ఉక్కు ఫ్యాక్టరీతోనే యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, అత్యంత వెనుకబడిన రాయలసీమ జిల్లాలు అభివృద్ధి కావాలంటే రాష్ట్ర విభజన నేపథ్యంలో ఇచ్చిన హామీ మేరకు కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎపిని అన్ని విధాలుగా నిర్లక్ష్యం చేయడంతో ఇక్కడున్న బిజెపి నేతలు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ సాధనే లక్ష్యంగా అన్ని వర్గాల **మిగతా 6వ పేజీలో...**

నంద్యాలలో శాంతియుతంగా నిరసన చేపడుతున్న నాయకులను బలవంతంగా అరెస్టు చేస్తున్న పోలీసులు

ఆత్మకూరులో విద్యాసంస్థల బంద్‌లో పాల్గొన్న నాయకులు, విద్యార్థులు


మూమెంట్ రిజిస్టర్ లో సంతకం చేస్తున్న కలెక్టర్

ఈవిఎంల ప్రథమ స్థాయి పరిశీలన పూర్తి

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలన పూర్తయిందని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ పేర్కొన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో ఈవీఎంల భద్రత గోడౌన్లో జరుగుతున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలన చివరి ఘట్టాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల నిర్వహణ కోసం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలన విజయవంతంగా ముగిసిందని తెలిపారు. కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్లకు సంబంధించి ఎఫ్ఎల్‌సి కార్యక్రమం బెల్ ఇంజనీర్లు, రెవెన్యూ, ఇతర సిబ్బంది నిర్వహించిన ఫస్ట్ లెవెల్ చెకింగ్ పూర్తయిందన్నారు. ఇందులో పార్లమెంటుకు సంబంధించి 2030 కంట్రోల్ యూనిట్లు, 2509 బ్యాలెట్ యూనిట్లు, 2452 వివి ప్యాట్లు, అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 1924 కంట్రోల్ యూనిట్లు, 2520 బ్యాలెట్ యూనిట్లు, 2451 వివి ప్యాట్లు మొదటి దఫా పరిశీలన పూర్తిచేసుకుని ఓటింగ్ ప్రక్రియకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఒక్కొక్క ఈవిఎంలో 1200 ఓట్లు వేసే మిషన్లు 80, వెయ్యి ఓట్లు వేసే మిషన్లు 80, ఐదు వందల ఓట్లు వేసే 60 మిషన్లలో మాక్‌పోల్ వేసే ప్రక్రియ కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈవిఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్‌కు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా హాజరయ్యారని చెప్పారు. అనంతరం గోడౌన్‌లో భద్రపరిచిన ఈవిఎంల నిఘా నిమిత్తం సెక్యూరిటీ గార్డ్స్‌కు నిర్మిస్తున్న షెల్టర్‌ను కలెక్టర్ పరిశీలించారు.అంతకు ముందు సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది హాజరుపట్టికను కలెక్టర్ పరిశీలించారు. ఈ పరిశీలనకు వైసిపి తరపున శ్రీనివాసరెడ్డి, రవికుమార్, సాయిరాం రెడ్డి, ఎన్ఎండి ఆరిఫ్, టిడిపి తరపున రామలింగారెడ్డి, నరేంద్ర కుమార్ రెడ్డి, సిపిఎం తదితర పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో, నోడల్ అధికారి సుబ్బారెడ్డి, రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవమూర్తుల విగ్రహాలు బహూకరణ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మ ప్రచార రథంలో ఏర్పాటు చేసేందుకు సోమ స్కంద మూర్తి ఉత్సవమూర్తుల విగ్రహాలను బుధవారం విశాఖపట్నంకు చెందిన మురళీకృష్ణ దంపతులు శ్రీశైల దేవస్థానానికి విరాళంగా అందజేశారు. బహుకరించిన స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను సాంప్రదాయ బద్ధంగా శాస్త్రోక్తంగా సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవమూర్తులను ప్రచార రథంలో ఏర్పాటు చేస్తామని ఆలయ అధికారులు తెలిపారు.

కార్యక్రమంలో పూర్ణానంద స్వామి, ఉప ప్రధానార్చకులు రాజశేఖర్ స్వామి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేష్, సహాయ కార్య నిర్వహణ అధికారి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమ్మ ఒడి వీడుతున్న సంగమేశ్వరాలయం

ప్రజాశక్తి - కొత్తపల్లి

గత కొన్ని నెలలు కృష్ణమ్మ ఒడిలో ఉన్న సంగమేశ్వరాలయం బయట పడుతుంది. కొత్తపల్లి మండలంలోని సప్త నదుల సంగమ తీరంలో వెలసిన సంగమేశ్వర క్షేత్రం కృష్ణానదిలో నీళ్లు తగ్గుతుండడంతో రోజురోజుకు ఆలయం బయటపడుతుంది. సంగమేశ్వర క్షేత్రం దర్శనం కోసం ఇరు రాష్ట్రాల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. వచ్చిన భక్తులు కృష్ణమ్మ పరవళ్ళు, ప్రకృతి అందాలు చూసి పర్యాటక ప్రదేశంలా ఉందని చర్చించుకోవడం విశేషం. కృష్ణానది నీటిలో సంగమేశ్వరాలయం ఎగువ ప్రాంతంలో ఉన్న అడవుల్లో పచ్చని చెట్ల మధ్య ప్రకృతి అందాలు, కనుచూపుమేరలో కృష్ణమ్మ పరవళ్ళు కనువిందు చేస్తున్నాయి. ఆలయ అర్చకులు తెలకపల్లి రఘురామ శర్మ ఆధ్వర్యంలో సప్త నదుల సంగమ జలాల్లో బుధవారం సంగమేశ్వర దీపం కార్యక్రమం నిర్వహించారు.

కృష్ణమ్మ ఒడి నుండి బయట పడుతున్న సంగమేశ్వర ఆలయం

15న ప్రజారక్షణ భేరి బహిరంగ సభ

- జయప్రదం చేయండి : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

విజయవాడలో ఈ నెల 15న జరిగే ప్రజా రక్షణ బేరి బహిరంగ సభలో కార్మికులు, కర్షకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వర రావు కోరారు. బుధవారం నందికొట్కూరు పట్టణంలోని సిపిఎం కార్యాలయం ఆవరణలో బహిరంగ సభ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 400 మండలాలకు పైగా వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు దెబ్బతిని రైతులు ఆత్మహత్య చేసుకుంటుంటే 100 మండలాలను మాత్రమే కరువుగా ప్రకటించడం విచారకరమన్నారు. కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని, ఎకరాకు రూ. 25 వేలు నష్టపరిహారం చెల్లించాలని, రైతు బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని, ఉపాధి కూలీలు వలసలు పోకుండా నివారించేందుకు కుటుంబానికి 200 రోజులు ఉపాధి పనులు పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు భాస్కర్ రెడ్డి, పకీర్ సాహెబ్, గోపాలకృష్ణ, శ్రీనివాసులు, కర్ణ, ఆంజనేయులు, నాగన్న, ఈశ్వరమ్మ, హుస్సేనమ్మ, రంగమ్మ, నరసింహ, ఏసన్న తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** రాష్ట్రంలో అసమానతలు లేని అభివృద్ధి జరగాలని కోరుతూ సిపిఎం చేపట్టిన ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర ముగింపు సందర్భంగా ఈ నెల 15న జరగబోతున్న చలో విజయవాడ, భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం బేతంచెర్ల పట్టణ కార్యదర్శి వైబి.వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వై.ఎల్లయ్య, సిఐటియు పట్టణ కార్యదర్శి బి.సంజీవ నాయుడు కోరారు. బుధవారం పట్టణంలోని పి.సూర్యనారాయణ భవన్‌లో చలో విజయవాడ పోస్టర్‌ను సీనియర్ నాయకులు వై.ఎల్లయ్య ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు బి.రామాంజనేయులు, శ్రీనివాసులు, సిహెచ్ మద్దిలేటి స్వామి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.మధు శేఖర్, రాముడు, కొలుములపల్లి రాముడు, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రామళ్లకోట భాష, గోరంట్ల తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరులో ప్రజారక్షణ భేరి గోడపత్రికను విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో అనంత రామ సుబ్బారెడ్డి

అనంత విద్యాసంస్థల్లో జాబ్ మేళా

- 22 మంది విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని అనంత డిగ్రీ కళాశాలలో బుధవారం హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 22 మంది విద్యార్థులు ఎంపికైనట్లు అనంత విద్యాసంస్థల అధినేత అనంత రామ సుబ్బారెడ్డి తెలిపారు. హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్ సంస్థ హెచ్ఆర్ గొల్లపల్లి సీమున్, రెహిమూన్‌లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు డిగ్రీ, ఎంఎస్సీ పూర్తయిన 44 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరు కాగా 22 మంది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అనంత రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇంటర్వ్యూలలో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు 13 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. జాబ్ మేళాలో ఎంపికైన వారు ఈనెల 15న తమ ఉద్యోగాలలో చేరుతారన్నారు. కార్యక్రమంలో అనంత విద్యాసంస్థల చైర్మన్ విజయలక్ష్మితో పాటు నరసింహ, వెంకటేశ్వర్లు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల నిరసన

ప్రజాశక్తి - బనగానపల్లె

విద్యార్థులను, ఉపాధ్యాయులను నోటికి వచ్చినట్లు దూషించిన పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు భోజన విరామ సమయంలో పాఠశాల గేటు ముందు ధర్నా చేశారు. క్లాస్ టీచర్ మాధవ స్వామిని,10వ తరగతి ఆడపిల్లలను బూతులు తిట్టిందని విద్యార్థులు తెలిపారు. క్షమాపణ చెప్పాలని, బాగా చెప్పే టీచర్లను అవమానపరచడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. వెంటనే హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు.

హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని నిరసన తెలుపుతున్న విద్యార్థులు

దోమ నివారణ మందు కోసం వెళ్తే గడ్డి మందు ఇచ్చారు..

- తెలియక పిచికారి చేసిన రైతు
- రెండెకరాల్లో పూర్తిగా ఎండిపోయిన వరి పంట
- అధికారులు న్యాయం చేయాలంటున్న

ప్రజాశక్తి - రుద్రవరం

'వరి పంటకు ఆశించిన దోమ నివారణ కోసం ఆళ్లగడ్డలోని రసాయనిక పురుగు మందుల దుకాణానికి వెళ్తే గడ్డి మందు ఇచ్చి పంపాడు. నాకు చదువు రాదు.. గడ్డి మందు అని తెలియక రెండు ఎకరాల వరి పంటకు పిచికారి చేశాను. నాలుగు రోజుల్లో పంటంతా మాడిపోయి పూర్తిగా చనిపోయింది.. దుకాణం యజమానిని అడిగితే గడ్డి మందు ఇవ్వలేదంటున్నాడు.. అధికారులు నాకు న్యాయం చేయండి' అంటూ రుద్రవరం మండలం ముత్తలూరు గ్రామానికి చెందిన రైతు అక్కల వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశాడు. వివరాలు.. రుద్రవరం మండలం ముత్తలూరు గ్రామానికి చెందిన రైతు అక్కల వెంకటేశ్వర్లు తిప్పారెడ్డి పల్లి గ్రామ సమీపంలోని లింగమయ్య స్వామి గుడికి వెళ్లే దారిలో తనకున్న రెండు ఎకరాల్లో వరి పంటను సాగు చేశాడు. పంట ప్రస్తుతం బాగా పెరిగి కంకి వేసే దశలో ఉంది. పంటకు దోమ ఆశించడంతో నివారణ కోసం ఆళ్లగడ్డ పట్టణంలోని రసాయనిక పురుగుమందుల దుకాణంలో మందులు కొనుగోలు చేశాడు. ఆ మందుల్లో దుకాణం యజమాని గడ్డి మందును కూడా రైతుకు ఇచ్చి పంపాడు. రైతు దోమ నివారణ కోసం కొనుగోలు చేసి తీసుకువచ్చిన మందులను పిచికారి చేశాడు. దీంతో నాలుగు రోజుల్లోనే వరి పంట అంతా ఎర్రగా మారి ఎండిపోయింది. దీంతో రైతు తాను పిచికారి చేసిన మందులలో గడ్డి మందు కలపడం వల్లే పంట పూర్తిగా చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. దాదాపు రూ.40 వేల దాకా పెట్టుబడులు పెట్టి పంట సాగు సాగు చేశానని రైతు వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు చదువు రాదని, మందుల కోసం వెళితే గడ్డి మందు ఇచ్చి తన పంట చనిపోవడానికి కారణమైన పురుగుమందుల అంగడి యజమాని దగ్గరికి వెళ్లి అడిగితే దోమ నివారణకు కోసమే మందులు ఇచ్చాము తప్ప గడ్డి మందు ఇవ్వలేదని అంటున్నాడని రైతు ఆవేదన వెలిబుచ్చారు. గడ్డి మందు ఇచ్చి పంట నష్టపోవడానికి కారణమైన ఎరువుల దుకాణం యజమానిపై వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని రైతు కోరారు. ఎరువుల దుకాణాలలో ప్రభుత్వం నిషేధించిన గడ్డి మందులను విక్రయిస్తూ రైతులను నష్టపోవడానికి కారణమవుతున్న రసాయనిక ఎరువుల దుకాణాలపై వ్యవసాయ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అలాగే మండలంలోని ఏ గ్రామంలోనైనా ఎరువుల దుకాణం యజమానులు రైతులకు బిల్లులు ఇవ్వకుండా ఇష్టానుసారంగా అమ్ముతున్నారని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

పూర్తిగా ఎండిపోయిన వరి పంట

గడ్డి మందు డబ్బాను చూపుతున్న బాధిత రైతు

మరింత చేరువగా రిజిస్టర్ విధానం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె : ప్రజలకు మరింత చేరువలో రిజిస్టర్ విధానాన్ని తీసుకొచ్చినట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లో కార్డు ప్రైమ్-2 వర్షన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రిజిస్టర్ విధానంలో నూతన విప్లవాత్మక మార్పులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. నంద్యాల, విశాఖ పట్నం, అనకాపల్లి, శ్రీబాలాజీ జిల్లాలో ప్రయోగాత్మకంగా సోమవారం నుంచి ప్రారంభించినట్లు చెప్పారు. ఈ నాలుగు జిల్లాల్లో పూర్తిస్థాయిలో అమలైన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా కార్డు ప్రైమ్-2 వర్షన్ విధానంను తీసుకువస్తారన్నారు. ఈ విధానం ద్వారా మోసాలను చాలా వరకు అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుండం నాగేశ్వర రెడ్డి, సబ్ రిజిస్టర్ శ్రీధర్ గుప్తా, జూనియర్ అసిస్టెంట్ శంషుద్దీన్, మంజుల, షాకీర్, ఇమ్రాన్, రైటర్ రామకృష్ణయ్య, బచ్చు మధుసూదన్, సుబ్బరాయుడు, మల్లేశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

కార్డు ప్రైమ్-2 వర్షన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల పట్టణం చెరువు కట్ట ప్రాంతంలో ఎపి టూరిజం శాఖ ఆధ్వర్యంలో గ్రీన్ కో కంపెనీ వారిచే చేపడుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. బోటింగ్, ల్యాండ్ స్కేపింగ్ తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో పనులను పూర్తి చేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో గ్రీన్ కో కంపెనీ ప్రతినిధులు, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, స్థానిక వార్డు కౌన్సిలర్ పురందర్ కుమార్, వైఎస్ఆర్‌సిపి నాయకుడు దేశం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న కౌన్సిలర్ టిఇ.దినేష్ గౌడ్

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-డోన్

డోన్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస నగర్‌కు చెందిన మదన గోపాల్ భార్య శ్రీలక్ష్మికి గర్భాశయ ఆపరేషన్ నిమిత్తం అయిన ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు పెట్టుకోగా రూ.20 వేలు మంజూరు అయ్యాయి. బుధవారం డోన్ పట్టణంలోని కొండపేటలో 13వ వార్డు కౌన్సిలర్ టి.ఇ.దినేష్ గౌడ్ చేతుల మీదుగా శ్రీలక్ష్మీ కుటుంబానికి చెక్కును అందజేశారు. సిఎం సహాయ నిధి కింద ఆర్థిక సహాయం అందజేసిన ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి, కౌన్సిలర్ దినేష్ గౌడ్‌కు మదన గోపాల్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలి

- సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ

ప్రజాశక్తి - డోన్

కష్టజీవులంతా అమర వీరుల త్యాగాల స్ఫూర్తితో పోరాడాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రంగనాయకులు పేర్కొన్నారు. బుధవారం డోన్ మండలంలోని ఉడుములపాడు గ్రామంలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నాటి దోపిడి, పీడనలు నేటికీ కొనసాగుతున్నాయని అన్నారు. దోపిడీ, పీడన లేని సమ సమాజం కోసం ఎందరో త్యాగధనులు విలువైన ప్రాణాలు అర్పించారని తెలిపారు. మజుందార్, చంద్ర పుల్లారెడ్డి, రామ నరసయ్య, నీలం రామచంద్రయ్య తదితరులు అమరులయ్యారని కొనియాడారు. కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు దొరపల్లె రాజు, ఐఎఫ్‌టియు నాయకులు మునీంద్ర, రామనాయుడు, శ్రీరాములు, దాసు, పిఓడబ్ల్యు నాయకురాలు మల్లిక, సభ్యులు సునీత, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

అమర వీరుల సంస్మరణ సభలో మాట్లాడుతున్న జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రంగనాయకులు

వైఎస్ఆర్ క్రాంతి పథం ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షులుగా సరిచంద్ర పాల్ ఎన్నిక

ప్రజాశక్తి - రుద్రవరం : రుద్రవరంలోని వైయస్సార్ క్రాంతి పథం (సెర్ప్)లో సిసిగా విధులు నిర్వహిస్తున్న సరిచంద్ర పాల్ ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వైయస్సార్ క్రాంతి పథంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలు, ప్రమోషన్లు, బదిలీలు తదితర వాటిపై చర్చించి అందరి సహాయ సహకారాలతో పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం సరిచంద్రపాల్‌ను పలువురు తోటి ఉద్యోగులు అభినందించారు.

నేటి నుండి 'పల్లెకు పోదాం' : జడ్పిటిసి

ప్రజాశక్తి - మహానంది : నేటి నుండి పల్లెపోదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి 23వ తేదీ వరకు ప్రతి గ్రామ పంచాయతీలోని సచివాలయాల వద్ద పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు భూమా సుబ్బరామయ్య, సాంబి రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. **అవుకు :** నేటి నుండి పల్లెకు పోదాం అనే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

10న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - సంజామల : ఈ నెల 10న మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నాగ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండల అధ్యక్షురాలు పోచా రమాదేవి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరుగుతుందని, మండలంలోని అధికారులు తమ ప్రగతి నివేదికలతో హాజరు కావాలన్నారు. అలాగే జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, సంబంధిత అధికారులు హాజరుకావాలన్నారు.

పిచ్చికుక్కదాడిలో నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - రుద్రవరం : మండలంలోని నరసాపురం గ్రామంలో బుధవారం పిచ్చికుక్క చేసిన దాడిలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు.. గ్రామానికి చెందిన శ్రీనివాసులు, లక్ష్మయ్య, నడిపి చంటి, మరో బాలికపై పిచ్చికుక్క దాడి చేసింది. గాయపడిన వీరు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స పొందారు. అనంతరం వారిని మెరుగైన చికిత్స నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వల్లంపాడు గ్రామ సర్పంచికు అభినందన

ప్రజాశక్తి - బనగానపల్లె : నియోజకవర్గంలోని కోయిలకుంట్ల మండలం వల్లంపాడు గ్రామ సర్పంచిగా ఎన్నికైన గార్లపాటి జగదీశ్వర్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా అభినందించారు. బుధవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో వల్లంపాడు గ్రామ సర్పంచిగా టిడిపి తరపున ఏకగ్రీవంగా ఎన్నికైన గార్లపాటి జగదీశ్వర్ రెడ్డికి పూలమాలలు వేసి బీసీ ఇందిరా అభినందించారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన వల్లంపాడ సర్పంచులు అభినందిస్తున్న బీసీ ఇందిరా

కొత్తపల్లిలో జోరుగా అభివృద్ధి పనులు

- వీధుల్లో సిసి రోడ్లు - నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు
- ఆగిన సచివాలయం-2, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాల పనులు ప్రారంభం

పునఃప్రారంభమైన విలేజ్ హెల్త్ క్లినిక్ పనులు

సిసి రోడ్లు వేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సహకారంతో వైసిపి నాయకులు నరేంద్ర రెడ్డి, బాల వెంకట్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి కొత్తపల్లి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అందులో భాగంగా గ్రామంలో సిసి రోడ్లు, విద్యుత్ ఆధునీకరణ వంటి పలు అభివృద్ధి పనులకు రూ. 40 లక్షలు నిధులు విడుదల చేయించారు. గతంలో గ్రామంలో కొన్ని రాజకీయ పరిణామాల వల్ల సచివాలయం-2, విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ నిర్మాణాలు ఆగిపోయాయి. ఎమ్మెల్యే చొరవ తీసుకుని ఆగిన భవన నిర్మాణాలను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. వాటికి సంబంధించిన సచివాలయం-2 భవనానికి రూ. 40 లక్షలు, విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్‌కు రూ. 17 లక్షల 50 వేలు విడుదల చేయించి పనులు పున:ప్రారంభించారు.

గ్రామంలో విద్యుత్ ఆధునీకరణ పనులు

గ్రామంలో విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేది. గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా విద్యుత్ ఆధునీకరణకు రూ. 10 లక్షలు కేటాయించారు. గ్రామంలో విద్యుత్ స్తంభాలు 8 మీటర్ల స్తంభాలు 28, 9 మీటర్ల స్తంభాలు 13, డ్యామేజీ పోల్స్ 23, రోడ్ లెవెల్ క్రాసింగ్ పోల్స్ 11 మీటర్లవి 17 ఉన్నాయి. వీటి స్థానంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్నారు. ట్రాన్స్‌ఫారం దిమ్మెలు 8 ఎత్తు పెంచారు. అభివృద్ధి పనుల పట్ల గ్రామ ప్రజలు, నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో గ్రామం అభివద్ధి

ఎమ్మెల్యే శిల్పారవి చంద్ర కిషోర్ రెడ్డి కొత్తపల్లి గ్రామంపై ప్రత్యేక చొరవ తీసుకున్నారు. నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది.

టి.శ్రీనివాస్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్, కొత్తపల్లి గ్రామం.

సిసి రోడ్లతో ఇబ్బందులు తొలగాయి

సిసి రోడ్డు లేనప్పుడు చిన్నపాటి వర్షానికి మోకాళ్ల లోతు నీళ్లతో నిండి చిత్తడి చిత్తడి అయ్యేది. వర్షం తగ్గిపోయాక దారి అంతా బురదతో నిండిపోయేది. ఇంట్లో నుంచి బయటకు రావాలన్నా, బయట నుంచి ఇంటికి రావాలన్నా చాలా ఇబ్బందులు పడేవాళ్ళం. ఇప్పుడు సిసి రోడ్ రావడం వల్ల ఆ ఇబ్బందులన్నీ తొలగిపోయాయి.

- చాకలి బాదుల్లా, కొత్తపల్లి గ్రామం.

నాడు విద్యుత్ తీగలు కిందికి వేలాడుతుండేవి

ఎస్సీ కాలనీలో 40 ఏళ్ల క్రితం నాటి స్తంభాలతో తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లం. తీగలు కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా ఉండేవి. స్తంభాలు ఎత్తు తక్కువగా ఉండటంతో తీగలు చేతికి తగిలేవి. ఎవరు లేని సమయంలో చిన్న పిల్లలు పట్టుకోవడానికి ప్రయత్నించే వారు. నిరంతరం భయపడేవాళ్లం. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకునే వారు కాదు. ఎమ్మెల్యే చొరవతో పాత స్తంభాల స్థానంలో ఎత్తయిన కొత్త వాటిని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది.

- ఎస్.చంద్రుడు కొత్తపల్లి గ్రామం, ఎస్సి కాలనీ.

దోపిడీ సాధనంగా పట్టణ సంస్కరణలు : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూర్

ప్రజలను దోచుకునే సాధనంగా పట్టణ సంస్కరణలు ఉన్నాయని, సంక్షోభం నుండి బయట పడేందుకు పాలకులు వాటిని వినియోగించుకుంటున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. యేసురత్నం, పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్‌లు విమర్శించారు. బుధవారం పట్టణంలోని డాక్టర్ ఏ. ధనుంజయ మీటింగ్ హాల్‌లో సిపిఎం పట్టణ కమిటీ సమావేశం నాయకులు ఎన్. స్వాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కరణల ప్రభావంతో ఏర్పడుతున్న సంక్షోభం నుండి బయటపడేందుకు పట్టణీకరణను ఒక సాధనంగా వాడుతున్నారని అన్నారు. పట్టణాల అభివృద్ధికి ఇవే అవరోధంగా మారుతున్నాయని, ప్రజలపై భారాలు పెరుగుతున్నాయని చెప్పారు. పౌర సదుపాయాలను వ్యాపారంగా మార్చేస్తున్నారని తెలిపారు. పేదలు నివసించే కాలనీలు, ధనికులు నివసించే కాలనీల మధ్య అసమానతలు విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉండే సిపిఎం కార్యకర్తలు సంస్కరణల వల్ల పడే భారాలను ప్రజలకు వివరిస్తూ వారిలో చైతన్యం చేస్తూ పోరాటాలకు సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో సిపిఎం పట్టణ నాయకులు మంజుల, మీనాక్షమ్మ, సురేంద్ర, రామ్ నాయక్, సద్దాం హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వి.యేసురత్నం

రబీ పంటకు టిజిపి కింద సాగునీరు అందదు

- రైతులందరూ గమనించాలి : ఎడిఎ

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

బండి ఆత్మకూరు మండలంలోని తెలుగు గంగ ప్రధాన కాలువ కింద వ్యవసాయం చేసే రైతులు రబీ పంటలకు సాగునీరు అందదనే విషయాన్ని గమనించాలని ఎడిఎ రాజశేఖర్ తెటలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని ఈర్నపాడు, వెంగల్ రెడ్డి పేట గ్రామాల్లో రైతులు సాగు చేసిన నారుమడులను ఎడిఎ రాజశేఖర్, మండల వ్యవసాయ అధికారి స్వాతి, సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ ఎండ కారు పంటకు తెలుగంగ, కెసి కెనాల్ కాలువలకు సాగునీరు ఇవ్వలేమన్నారు. బోర్లు, బావులు ఉన్న రైతులు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. రైతులు అనవసరంగా వరి పంట సాగు చేయడం వల్ల తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. శ్రీశైలం రిజర్వాయర్ నందు తక్కువ స్థాయి నీటి లభ్యత ఉన్న కారణంగా వెలుగోడు రిజర్వాయర్‌లో కూడా అనుకున్నంత స్థాయిలో నీటి నిలువలు లేవని రైతులు గమనించాలన్నారు. వేసవి కాలంలో నీటి అవసరాలను గుర్తించి రైతులకు ఈ విషయాలను తెలియజేస్తున్నట్లు చెప్పారు. రైతులు రబీ పంట సాగు చేయడానికి అవకాశం లేదన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఈర్నపాడు గ్రామంలో నారుమళ్లను పరిశీలిస్తున్న ఏడిఏ

దీపావళిని ప్రశాంతంగా జరుపుకోండి : డిఎస్‌పి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు దీపావళి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని డిఎస్‌పి వెంకటరామయ్య అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రానున్న దీపావళి పర్వదినం సందర్భంగా లైసెన్సు కలిగిన వ్యాపారులు మాత్రమే టపాసుల విక్రయం జరపాలన్నారు. ఆళ్లగడ్డలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాత్కాలిక దుకాణాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. క్రాకర్స్ అమ్మే ప్రాంతాలలో ఎవరూ బీడీలు, సిగరెట్లు వెలిగించరాదని సూచించారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్లోని ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. **చాగలమర్రి :** లైసెన్సు లేకుండా బాణాసంచా విక్రయాలు చేయకూడదని ఆళ్ళగడ్డ ఫైరెక్స్ అధికారి వీరారెడ్డి తెలిపారు. మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో కొంతమంది ఫ్యాన్సీ అండ్ జనరల్ స్టోర్స్ యజమానులను ఆయన సూచనలు చేశారు. బాణాసంచా దుకాణాల వద్ద ఫైర్ సేఫ్టీకి నీళ్ళను అందుబాటులో ఉంచాలన్నారు.

టిడిపి నేత కుటుంబానికి మాండ్ర పరామర్శ

ప్రజాశక్తి - మిడుతూరు

మిడుతూరు మండల కేంద్రానికి చెందిన టిడిపి నాయకులు ఖాతా చంద్రశేఖర్ రెడ్డి కుటుంబాన్ని నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి బుధవారం పరామర్శించారు. ఖాతా చంద్రశేఖర్ రెడ్డి మృతి చెందాడని తీరని లోటన్నారు. అనంతరం కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో నందికొట్కూరు మాజీ ఎంపిపి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న మాండ్ర శివానందరెడ్డి

నేటి నుండి 'ఏపికి జగనే ఎందుకు కావాలంటే'

- కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి : ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' అనే బృహత్తర కార్యక్రమాన్ని వైసిపి నాయకులు, శ్రేణులు విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలు కోరారు. బుధవారం నంద్యాల పట్టణంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎపికి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను తెలియజేస్తామన్నారు. అర్హత ఉండి పథకాలు రానివారికి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. గత టిడిపి ప్రభుత్వం, నేటి వైసిపి ప్రభుత్వం మధ్య ఉన్న తేడాను ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమం గ్రామాలలో ఒక పండగలా నిర్వహిస్తామని తెలిపారు. నంద్యాల నియోజకవర్గంలో ప్రతిపక్ష నాయకులు చేస్తున్న అసత్యపు ఆరోపణలను తిప్పికొడుతూ గత 67 రోజుల నుండి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూ ఇది అభివృద్ధి కాదా అని తెలుపుతూ వారికి దీటైన సమాధానం ఇస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైసిపి పాణ్యం నాయకులు సూర్యనారాయణ రెడ్డి, నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్‌షావలి, కౌన్సిలర్ సమ్మద్, నాయకులు దేశం సుధాకర్ రెడ్డి, బుగ్గరపు నాగరాజు, నాగేంద్ర, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్‌లు

పేదల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : రాష్ట్రంలో పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గొర్విమాని పల్లి, కొండమీదపల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని జరిగింది. ఎమ్మెల్యేకు, జిల్లా పరిషత్ చైర్మన్‌లకు ఎంపిటిసి పులి ప్రకాశ్ రెడ్డి, నాయకులు బివి జగన్, సర్పంచ్ బోయ రామాంజనేయులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన విన్నపాలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో వైసిపి ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, నాయకులు, అధికారులు, బూత్ కమిటీ కన్వీనర్‌లు, సచివాలయం కన్వీనర్లు, సభ్యులు, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు

సిఎం సహాయనిధి వరం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : సిఎం సహాయనిధి వరంలాంటిదని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. నంద్యాల పట్టణం 6వ వార్డుకు చెందిన రవి తనకు లివర్ ట్రాన్స్ ప్లాంట్ ఆపరేషన్‌కు ఆర్థిక సాయాన్ని అందించాలని కోరుతూ స్థానిక కౌన్సిలర్ పురంధర్ కుమార్‌ను సంప్రదించాడు. కౌన్సిలర్ ద్వారా ఎమ్మెల్యేను కలవగా ఆయన వెంటనే స్పందించి సిఎంఆర్ ద్వారా లెటర్ అఫ్ క్రెడిట్ రూ. 10 లక్షలు ఆపరేషన్‌కు సంబంధిత స్టార్ హాస్పిటల్‌కు సిఫారసు లేఖను బాధితుడికి అందజేశారు.

రూ.10 కోట్లతో పామిడి నీటి పథకం పునరుద్ధరణ

- 17 గ్రామాలకు తాగునీరు సరఫరా
- ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - ప్యాపిలి

దివంగత ప్రధాని పివి నరసింహారావు కాలం నాటి పామిడి నీటి పథకాన్ని రూ. 10 కోట్లతో పునరుద్ధరించి ప్యాపిలి మండలంలోని 17 గ్రామాలకు తాగునీరు అందిస్తున్నట్లు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం ప్యాపిలి మండలంలో మంత్రి బుగ్గన పర్యటించారు. ముందుగా ఎస్.రంగాపురం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త బాలరంగయ్య ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ప్యాపిలి-హైదరాబాద్‌కు బస్ సర్వీస్‌కు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ప్యాపిలి పట్టణంలోని బస్టాండ్ నిర్మాణ పనులను పరిశీలించారు. బస్ సర్వీసుల ప్రారంభోత్సవం సందర్భంగా బస్టాండ్ నుండి పట్టణంలో ఉన్న షాదిఖానా వరకు ప్రయాణం చేశారు. అనంతరం రూ. 30 లక్షలతో ఆదునీకరిస్తున్న షాదిఖానా పనులను పరిశీలించారు. షాదిఖానాలో అన్ని వసతులు ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ చేరుకుని అక్కడ జరుగుతున్న పురోగతి పనులను మంత్రి పరిశీలించారు. మరుగుదొడ్లు, గెస్ట్ హౌస్‌కు ఒక వైపు ఉన్న గేటు మార్చాలని ఆదేశించారు. పార్కులు, పచ్చని చెట్లు, చిన్నారులకు ఆడుకునే వసతులు, ఇందిరాగాంధీ కాలంలో బస చేసినట్లు చెప్పుకునే అతిథి గృహాన్ని అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దాలన్నారు. అనంతరం మంత్రి సమక్షంలో జలదుర్గం గ్రామానికి చెందిన 200 కుటుంబాలు వైసిపిలోకి చేరాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంలో టిడిపి నాయకుల కళ్ల ముందు అభివృద్ధి జరిగితే జరగలేదని మాట్లాడటం ఎంతవరకు సమంజసమని, అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. రాజకీయాల్లో హుందాతనం, బాధ్యత, మాటమీద నిలబడే వ్యక్తిత్వం లేని వ్యక్తి టిడిపి డోన్ ఇన్చార్జ్ సుబ్బారెడ్డి అన్నారు. డోన్ నియోజకవర్గ ప్రజలకు సెంటున్నర స్థలంలో ఇళ్ల పట్టాలిస్తానని ఇంటింటికి తిరుగుతున్న విధానమే అందుకు నిదర్శనమన్నారు. ప్రజలను అమాయకులను చేసి తర్వాత నిలువునా ముంచాలనుకునే ఆచరణ సాధ్యం కాని హామీలు ప్రకటిస్తున్నారని అన్నారు. ప్యాపిలి పట్టణానికే 7 వేల మంది పేదలకు ప్లాట్లు ఇవ్వాలంటే 175 ఎకరాలు కావాలన్నారు. ప్యాపిలి చుట్టుపక్కల ఎకరానికి రూ.50 లక్షల చొప్పున రూ.87.5 కోట్లు పెట్టి సుబ్బారెడ్డి ఇళ్ల పట్టాలిస్తారా..? వారి అధినేత చంద్రబాబు ఇస్తారా..? ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, జెడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ రాజనారాయణ మూర్తి, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ మెట్టు వెంకటేశ్వరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, స్థానిక సర్పంచ్ లక్ష్మీదేవి, మల్లికార్జునరెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, బొరెడ్డి రాము, కృష్ణారెడ్డి, కమతం భాస్కర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, మస్తాన్ ఖాన్, రామిరెడ్డి, చంద్రయ్య, ప్రభాకర్ రెడ్డి విగ్నేశ్వర్ రెడ్డి, సాగర్ రెడ్డి, నిజాముద్దీన్, రసూల్, రఘు బషీర్, షాషా, ఎర్రిస్వామి, అంజి, ఇమాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలిస్తున్న చైర్మన్ డాక్టర్ ఆసియా

జగనన్న ఆరోగ్య సురక్షతో భరోసా : చైర్మన్

ప్రజాశక్తి - ఆత్మకూరు

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలందరికీ భరోసాలాంటిదని ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా అన్నారు. బుధవారం పట్టణంలోని 4వ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ప్రజలకు ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పెనుకొండ శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మూల రాజగోపాల్, కౌన్సిలర్లు మిట్ట కందాల మహబూబ్బుల్లా, రంగస్వామి, బోర్వెల్ రహిమాన్, మాజీ వార్డు కౌన్సిలర్, జిల్లా సెక్రెటరీ తిమోతి, షఫీ ఉల్లా, ముర్తుజా, నాయకులు బెస్త శ్రీనివాసులు, వరాల మాలిక్, సచివాలయ, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నిరుపేదల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. బుధవారం నందికొట్కూరు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి చేసిన సందర్భంగా ఎమ్మెల్యే ఆర్థర్‌కు అభినందన సభ నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, వంగాల సిద్ధారెడ్డి, డాక్టర్ వనజ, తమ్మడపల్లి విక్టర్, దామగట్ల రత్నం, సంజన, సగినేల వెంకటరమణ, బాలస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్

విధుల పట్ల అలసత్వం వద్దు : సిడిపిఒ

ప్రజాశక్తి - బేతంచెర్ల

అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తమ సేవల పట్ల అలసత్వం వహించరాదని ఐసిడిఎస్ డోన్ సిడిపిఒ శంషాద్ బేగం అన్నారు. బుధవారం బేతంచెర్ల మండలంలోని రేపల్లి, వీరాయిపల్లి, వెంకటగిరి గ్రామాలతోపాటు బేతంచెర్ల పట్టణంలోని 6వ అంగన్వాడీ సెంటర్‌లను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ బాలామృతంతో పాటు ప్రభుత్వ సరఫరా చేస్తున్న ఆహార పదార్థాలను సరైన సమయంలో, నిర్ణయించిన మోతాదులో సక్రమంగా అందించాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ తిప్పమ్మ, రాధమ్మ, శోభారాణి, పరమేశ్వరి, పద్మావతి, అంగన్వాడి టీచర్లు షేభారాణి, శ్రీదేవి ,రమణమ్మ, అనూష, సంతోష, దయామని, తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

5వ పేజీ తరువాయి... ప్రజలను కలుపుకొని ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. నేడు జరిగిన విద్యాసంస్థల బంద్ విజయవంతమయిందని తెలిపారు. కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి యువజన సంఘం నాయకులు రవి, బాలాజీ, విష్ణు, షాహిద్, రంగ, వినోద్, హరి, కిరణ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. **వెలుగోడు** పట్టణంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమయింది. యాజమాన్యానికి, విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎం.శివశంకర్ ధన్యవాదాలు తెలిపారు. **కొత్తపల్లిలో**ని విద్యా సంస్థలు బంద్ పాటించాయి. ఎస్ఎఫ్ఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కె.దినేష్ కుమార్, ఆత్మకూరు మండల అధ్యక్షులు ప్రేమ్, పిడిఎస్యు జూనియర్ భాష, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐసా, టౌన్ ప్రెసిడెంట్ వర్ధన్, నాయకులు పాల్గొన్నారు. **బేతంచెర్ల**లో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ విజయవంత మయ్యింది. పాలిటెక్నికల్ కళాశాలలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మధు శేఖర్ మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ నాయకులు వన్నూరు వలి,నాగరాజు, మహేష్, ప్రేమ్ చందు, దినేష్‌లు పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్టు :** సుండిపెంటలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు టి.మల్లికార్జున ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీరింగు పార్కు నుండి బస్టాండు, అంబేద్కర్ సెంటర్ వరకు చేపట్టారు. నాయకులు రాజు, శ్రీనివాసులు, దానియేలు, మల్లేష్, మహేష్, నాని, శివ, శంకర్, బన్నీ, విద్యార్థులు పాల్గొన్నారు. **ఆత్మకూరు** పట్టణంలో విద్యాసంస్థల బంద్ విజయవంత మయింది. వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు జునైద్ బాషా, కె.దినేష్ కుమార్, వర్ధన్, ప్రేమ్, నాయకులు పాల్గొన్నారు. **పాణ్యం**లోని అన్ని విద్యాసంస్థలు బంద్‌కు మద్దతుగా స్వచ్ఛందంగా సెలవు పాటించాయి. పాణ్యం హైస్కూల్ నుండి విద్యార్థులతో బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా సహాయక కార్యదర్శి బత్తిని ప్రతాప్, ఎఐఎఫ్‌బి రాష్ట్ర నాయకులు వనం వెంకటద్రి, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజా, సతీష్, మధు, జానీ, మనోహర్ పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** పట్టణంలోని విద్యాసంస్థల బంద్ పూర్తి స్థాయిలో విజయవంతం అయిందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డక్క కుమార్, పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు మర్రిస్వామి, జిల్లా నాయకుడు నవీన్ కుమార్, ఐసా డివిజన్ కార్యదర్శి రంగస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మహానంది అన్నారు. ఏఐఎస్ఎఫ్ తాలూకా నాయకులు దినేష్, వినోద్, మధు, హరివర్ధన్, రాము, శ్రీకాంత్, విక్రమ్, అభి, విద్యార్థులు పాల్గొన్నారు.

బేతంచెర్లలో...

సుండిపెంటలో...

నందికొట్కూరులో...

పాణ్యంలో...

CHANGE OF NAME

I, PADIGAPATI SREELEKHA (old name) W/O THAMIDELA RAMA JAGANNATHA REDDY, H.NO. 4-62, Gounda Street, Banaganapalle - 518124 Nandyal Dist, Andhra Pradesh here by state that I have changed my name PADIGAPATI SREELEKHA(old name) to THAMIDELA LALITHA DEVI (New Name) and known as THAMIDELA LALITHA DEVI.